**File No.FIN04-13/7/2024-GENERAL SEC-DOID**

20/9/24
SEP 2024

<u>Through e-mail/Registered Post.</u>

**బీమా నిర్దేశాలయము**
**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, మంగళగిరి, అమరావతి**

మెమో నెం : 2510728/సాధారణ/2024-25 తేది : 18/09/2024

విషయము : బీమా నిర్దేశాలయము - సాధారణ విభాగము - నిధి పోర్టల్ - పాలసీదారులకు సత్వర సేవలు అందజేయుట - పర్యవేక్షకులు మరియు పొరుగు సేవల సిబ్బందికి తగు సూచనలు మరియు ఆదేశములు జారీ చేయుట – గురించి.

నిర్దేశము : ఈ కార్యాలయ మెమో నెం.2510728/ సాధారణ/2024-25, తేది : 30-07-2024 మరియు తేది : 02-08-2024.

P. 656382

<<>>

పై విషయమును మరియు నిర్దేశమును పురస్కరించుకొని సంయుక్త/ఉప/సహాయ సంచాలకులు, ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయముల వారికి తెలియజేయునది ఏమనగా, నిధి పోర్టల్ డాష్ బోర్డ్ నందు "pendency" పరిశీలించిన మీదట, పాలసీదారులకు సత్వర మరియు మెరుగైన సేవలు సకాలములో అందజేయు నిమిత్తమై ఈ క్రింద పేర్కొన్న సూచనలు జారీ చేయడమైనది.

i. పర్యవేక్షకులకు(Superintendents) ఇకమీదట మేకర్(Maker) మరియు చెక్కర్(Checker) బాధ్యతలను నిర్వహించుటకై ఆదేశిస్తూ, వారి వారి కార్యాలయములో ఉన్న pendency ని దృష్టిలో ఉంచుకొని, F.I.F.O. (First in First Out) ను విధిగా పాటిస్తూ, ఫిజికల్ ఫైల్(Physical File) లో ఉన్న పాలసీదారుల వివరముల ఆధారముగా, నిధి పోర్టల్ లో ఉన్న ఎలక్ట్రానిక్ డేటాతో సరిపోల్చి పెండింగ్ లో ఉన్న అన్ని Claim Applications మరియు Loan Applications అమలులో ఉన్న అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ సత్వరమే disposal కొరకై తగు చర్యలు గైకొనవలసి ఉంటుంది. దీనికి గాను, సహాయ సంచాలకులు (కంప్యూటర్స్), బీమా నిర్దేశాలయము, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, మంగళగిరి, అమరావతివారు నిధి పోర్టల్ నందు తగు సదుపాయము ఏర్పాటు చేయవలసి ఉంటుంది. అదేవిధముగా అందరు బీమా అధికారులు అట్టి ప్రాప్తికి Office Order జారీ చేయవలసి ఉంటుంది.

ii. Out sourcing Man power staff కు సంబంధించి, ప్రతి ఒక్క సిబ్బంది Office Order ప్రకారము రెగ్యులర్ సిబ్బంది (మేకర్) తో పాటుగా, పాలసీదారులకు సత్వర పనుల నిర్వహణకై ఈ క్రింద పేర్కొన్న విధముగా ఒక నిర్దిష్టమైన రిజిస్టర్ నిర్వహిస్తూ F.I.F.O.(First in First Out) ను విధిగా పాటిస్తూ, ఫిజికల్ ఫైల్(Physical File) లో ఉన్న పాలసీదారుల వివరముల ఆధారముగా, నిధి పోర్టల్ లో ఉన్న ఎలక్ట్రానిక్ డేటాతో సరిపోల్చి పెండింగ్ లో ఉన్న అన్ని Claim Applications మరియు Loan Applications అమలులో ఉన్న అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ నిధి పోర్టల్ నందు ప్రాసెస్ చేసి సదరు "రిజిస్టర్" నందు రోజు వారిగా నమోదు చేస్తూ, ఫిజికల్ ఫైల్(Physical File) తో పాటుగా Maker (SA/JA), Checker (Superintendent) ద్వారా అధికారి వారి ధ్రువీకరణ కై విధిగా సమర్పించవలసి ఉంటుంది .

a. **<u>Out sourcing Man power staff Loan /Claim applications daily disposal register</u>** :

సిబ్బంది పేరు:-----------------------------,APCOS-ఐ.డి.నెంబర్:---------------------------
విభాగము పేరు:--------------------ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయము పేరు-----------
నెల-------------------

| Sl. No. | Policy Number | Name of the Policy holder | Name of the Maker & Employee I.D.No, in which the application processed in NIDHI portal | Section Name | Date of Process In NIDHI portal & Submitted to next level | Dated Signatures of :- | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | DEO | Maker | Checker | Approver |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | | | |
| | | | | | | | | | |

b. పై దృవీకృత రిజిస్టర్ కాపీ ని Monthly periodicals తో పాటు బీమా నిర్దేశాలయమునకు ప్రతినెల విధిగా పంపవలసి ఉంటుంది।

కావున, పై విషయములను దృష్టిలో ఉంచుకొని అందరు ప్రభుత్వ జీవిత బీమా అధికారులు సత్వర చర్యలు గైకొని, పెండింగ్ ఉన్న Claim మరియు Loan Applications డిస్పోసల్ చేయుటకై యుద్ధప్రాతిపదికన చర్యలు గైకొనలసినదిగా ఆదేశిస్తూ, అదే విధముగ డిస్పోజల్ చేయు క్రమములో నియమ నిబంధనలు ఉల్లంఘించిన యెడల, అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారము తగు క్రమశిక్షణ చర్యలు గైకొనబడునని తెలియజేయడమైనది। ఇట్టి ఉతర్వులను సంబంధిత పర్యవేక్షకులకు మరియు పొరుగుసేవల సిబ్బందికి అందజేసి, అట్టి Acknowledged కాపీలను బీమానిర్దేశాలయమునకు పంపవలసినదిగా ఆదేశించడమైనది।

R Srinivas
బీమా సంచాలకులు

సంయుక్త/ఉప/సహాయ సంచాలకులు,
ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయము,
శ్రీకాకుళము/విజయనగరం/విశాఖపట్నం/కాకినాడ/ఏలూరు/విజయవాడ/గుంటూరు/ఒంగోలు/నెల్లూరు/కడప/కర్నూలు/
అనంతపురము మరియు చిత్తూరు।

ప్రతి:-

సహాయ సంచాలకులు, కంప్యూటర్ విభాగము, బీమా నిర్దేశాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మంగళగిరి,అమరావతి।

Digitally Signed by R Srinivas
Date: 18-09-2024 13:37:19
Reason: Approved